SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర పత్రిక దినపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	చేతిలోనుంచి రు. పై.
సంవత్సరం చందా	54-00	44-00
అర్ధ సంవత్సరం	27-00	22-00
3 మాసములు	13-50	11-00
నెల చందా	4-50	3-75

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ప్రముఖ మాస పత్రిక భారతి చదివండి

ఉదయం ** విజయవాడ మంగళవారం 28-4-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 27 6 పుటలు 12 పైసలు

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జూన్ 7వ తేదీనుంచి ప్రారంభం

ఎన్నికల కార్యక్రమం మార్పు: మంత్రి రామస్వామి ప్రకటన

జూన్ 21 వరకు ఎన్నికల నిర్వహణ: మే 22 వరకు అభ్యర్థి పత్రాల స్వీకరణ

160 లక్షల మంది వోటర్లు ఎన్నికలలో పాల్గొనే సూచన:

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 27:

జూన్ 7 వ తేది నుంచి 21 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి 160 లక్షలమంది వోటర్లు పంచాయతి ఎన్నికలలో పాల్గొంటారు.

పంచాయితీరాజ్య శాఖామంత్రి శ్రీ లోట రామస్వామి ఎన్నికల తేదీ గూర్చి జరిగిన మార్పు లపై పనిచేయాలంటే పత్రికావిలేఖరులలో మాట్లాడుతూ ఈ విధంగా తెలియ జేశారు.

పంచాయితీల ఎన్నిక నోటీస్ తేది మే 14. అభ్యర్థి పత్రాల స్వీకారం మే 22. పరిశీలన తేది మే 23. ఉప సంహరణ తేదీ మే 26 మధ్యాహ్నం మూడు గంటలవరకు. నక్రమ అభ్యర్థుల జాబితా ప్రకటన అప్పీళ్లు లేక పోతే మే 26. అప్పీళ్లు ఉంటే మే 30.

ఎన్నిక తేదీలు జూన్ 7, 9, 11, 13, 15, 17, 19, 21. జూన్ 30వ తేదీలో ప్రభుత్వం పంచాయితీల పదవీ కాలాన్ని ఒక ఏడాది పాటు పెంచుతూ గత జూన్‌లో చేసిన ఉత్తర్వు అంతవై పోతుంది. శాంతిభద్రతల రక్షణలో ప్రభుత్వం నిమగ్నమై ఉన్నందువల్ల అప్పుడు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. రాష్ట్రంలో పున్న పంచాయితీల సంఖ్య 15961 ఇందులో పాతవాటి నుంచి విడదీసి ఏర్పరచిన 571 నియోజక వర్గాల సంఖ్య 124240 గ్రామ జనాభాలో 319 లక్షల 76 వేల మందిలో సగం మంది ఓటర్లుగా ఎన్నికలలో పాల్గొనవలసి ఉన్నది.

పంచాయితీరాజ్యచట్టం వచ్చాక ఇది రెండవ సాధారణ ఎన్నిక. ఎన్నికలు స్వేచ్ఛగా జరగడానికి పబ్లిక్ సిబ్బందిని ఆ బ్లాక్‌లో కాకుండా వేరే బ్లాక్‌లకు తరలిస్తారు. ఏకగ్రీవంగా ఎన్నికున్న సంపాయితీలకు బహుమతులు ఇస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనవల్ల కిందటిసారి 47 శాతం ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించుకున్నారు. ఆ బహుమతుల మొత్తం రెండు కోట్ల పది లక్షల రూపాయలలో 73 లక్షలే ప్రభుత్వం పెట్టింది. మిగతా డబ్బు ఇంకా వెళ్లించలేదు. ఈసారి బహుమతుల ప్రకటన ప్రభుత్వం పెట్టలేదు. ఎన్నికల నిర్వహణకు 75 లక్షల రూపాయలు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ జరిగిన మార్పు ఎన్నికం తేదీలో జరిగిన సర్దుబాటు తప్ప వాయిదా వేయడం కాదని మంత్రి వివరించారు.

అక్రమిత కాశ్మీరులో చైనా సేనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: పాకిస్తాన్ ఆక్రమణ క్రింద ఉన్న 'అజాద్ కాశ్మీర్' లో చైనా సైన్యాలు ప్రవేశించాయని, అత్యంత తీవ్రమైన ఈ విషయాన్ని గురించి వెంటనే చర్చించాలని ఇండిపెండెంట్ సభ్యుడు బకరాలీఖుర్జా ఇవాళ లోక్‌సభలో కోరారు.

సభాపతి శ్రీ ఢిల్లాన్ ఈ కోర్కెను తిరస్కరిస్తూ, ఇటువంటి విషయాలను సభలో చర్చకు తెచ్చేందుకు నిర్ణీతమైన పద్ధతి ఉన్నదని, ఆ పద్ధతిని అనుసరించాలని అన్నారు.

ఏకగ్రీవ ఎన్నికలకు బహుమతి పథకం రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 27:

జూన్ 7 వ తేది నుంచి 21 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి 160 లక్షలమంది వోటర్లు పంచాయతి ఎన్నికలలో పాల్గొంటారు.

ఎన్నికల తేదీలు జూన్ 7, 9, 11, 13, 15, 17, 19, 21. జూన్ 30వ తేదీలో ప్రభుత్వం పంచాయితీల పదవీ కాలాన్ని ఒక ఏడాది పాటు పెంచుతూ గత జూన్‌లో చేసిన ఉత్తర్వు అంతవై పోతుంది. శాంతిభద్రతల రక్షణలో ప్రభుత్వం నిమగ్నమై ఉన్నందువల్ల అప్పుడు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. రాష్ట్రంలో పున్న పంచాయితీల సంఖ్య 15961 ఇందులో పాతవాటి నుంచి విడదీసి ఏర్పరచిన 571 నియోజక వర్గాల సంఖ్య 124240 గ్రామ జనాభాలో 319 లక్షల 76 వేల మందిలో సగం మంది ఓటర్లుగా ఎన్నికలలో పాల్గొనవలసి ఉన్నది.

అస్సాంలో 'గెరిల్లా యుద్ధానికి' నక్సలైట్ల పథకం

రాష్ట్రవ్యాప్తంగా అధికారుల అప్రమత్తత: శుక్రవారాల 59 మంది అరెస్టు

గౌహతి, ఏప్రిల్ 27:

అస్సాంలో దీర్ఘకాలికమైన 'గెరిల్లా పోరాటం' ప్రారంభించాలని రాష్ట్రవ్యాప్తంగా నక్సలైట్లు ఎత్తుకం వేశారని, అందుచేత అన్ని జిల్లాలలోని అధికారులు అప్రమత్తంగా వుండాలని అస్సాంప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ఉత్తర్వులు జారీకావడానికి ముందు ఇక్కడకు 34 మైళ్ల దూరంలోవున్న శుక్రవారా అనే పట్టణంలో నక్సలైట్లని చెప్పబడుతున్న 59 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన నిన్న జరిగింది. చట్టబద్ధమైన ప్రభుత్వాన్ని కూలద్రోయాలని వీరు కుట్రపన్నినట్లు మేజిస్ట్రేట్ కోర్టులో వీరు దాఖలు చేయబడింది. అరెస్టయిన వారిలో 47 మంది వ్యవసాయ కూలీలు, ముగ్గురు ఉపాధ్యాయులు, ఎనిమిదిమంది నిరుద్యోగ యువకులు కూడా వున్నారు. పోలీసులు ఈ దాడిలో ఒక రివాల్వర్‌ను, నక్సలైట్ సాహిత్యాని స్వాధీనపరచుకున్నారు.

పట్టికుపర్ స్కూళ్ళ కార్మికుని ఇంటిపై పోలీసులు నిన్న దాడిచేసినప్పుడు ఈ నక్సలైట్లు పట్టుబడ్డారు.

మార్క్సిస్టు–లెనినిస్టు పార్టీ (నక్సలైట్ల పార్టీ) జిల్లాశాఖను పశ్చిమబెంగాల్లోని గోల్పారా జిల్లాలో స్థాపించారని, ఇదిగాకరాష్ట్ర మంతటా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నక్సలైట్‌లు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారని పోలీసులు తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌కు సరిహద్దులలో వున్న గోల్పారా, కూచ్‌బిహార్‌లలో నక్సలైట్ల శిక్షణ కేంద్రాలు నెలకొల్పారని, తూర్పుపాకిస్తాన్‌లో వున్న తీవ్రవాద కమ్యూనిస్టులకు, ఇక్కడి నక్సలైట్లకు సంబంధాలు వుండేవుండవచ్చునని పోలీసులు చెప్పారు.

నూకల రామచంద్రారెడ్డి సహా 30 మంది సత్యాగ్రహులు అరెస్టు

తెలంగాణా ఉద్యమం పందర్భంగా రాజధానిలో మూతిలచే బస్సులపైరాళ్లవర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు ఏప్రిల్ 27:

ప్రత్యేక తెలంగాణా సంప్రోళన సందర్భంలో సుల్తాన్ బజార్ గడియార స్తంభం దగ్గర సత్యాగ్రహం చేయనచ్చిన మాజీ రెవిన్యూమంత్రి, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శాసన మండలిలో తెలంగాణా ఐక్యసంఘటన నాయకుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి గార్లతో సహా దాదాపు 30 మందిని పోలీసులు నిర్బంధం లోకి తీసుకున్నారు.

వీరిలో పాతిక మందిని నిజాదాజ్జలను ఉల్లంఘించినందుకు న్యాయ స్థానానికి తీసుకు వెళ్లారు. రామచంద్రారెడ్డి వ్యయాన్ని, మరో ఇద్దరిని పోలీస్ కంట్రోల్ రూంకు తీసుకు వెళ్లి, ఇంటికి వెళ్లిపొమ్మని చెప్పగా, వారు ఇంటికి వెళ్లడానికి నిరాకరించారు. అప్పుడు వారిని కూడా న్యాయస్థానానికి తీసుకు వెళ్లారు.

నిన్నటి వరకు ప్రశాంతంగా జరిగిన ఉద్యమం ఇవాళ దుర్వ్యవస్థ ఘట్టంలోకి పడింది. ఆందోళనకారులు బస్సులపై రాళ్లు వేసినందువల్ల రోడ్డు రవాణాసంస్థవారు కొంత సేపు కొన్ని రస్తాలపై బస్‌లను ఉపసంహరించుకున్నారు.

ఇసామియా బజార్ నుంచి సత్యాగ్రహులు ఊరేగింపుగా తెలంగాణా నినాదాలుచేసుకుంటూ వచ్చారు.

పోలీస్ బందోబస్తు గట్టిగా జరిగింది. సత్యాగ్రహులను నిర్బంధంలోకి తీసుకున్నాక పోలీసులు జనాన్ని చెదరగొట్టడం ప్రారంభించారు. మూకలు అక్కడ ఉన్న ఆరు బస్సులపై రాళ్లు విసిరారు. కోటీలో వున్న ఒక ఆసుపత్రిలో ప్రవేశించి, బల్లలుతిగులబెట్టారు. ఒక వ్యాన్‌ను కూడా పాడు చేశారు. నగరంలో పోలీస్ బందోబస్తు గట్టిగా జరిగింది.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మూకలను ప్రశాంత పరచ యత్నించారు. ఒక కుర్రాడిని పోలీస్ అమానుషంగా కొట్టాడని, ఆపోలీస్‌పై వెంటనేచర్యతీసుకుంటామని పోలీస్ అధికారి ఒకరు తమకు హామీ ఇచ్చారని, అందువల్ల జనం ప్రశాంతంగా వెళ్లిపోవసిందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

నిన్న సాయంత్రం నగర పోలీస్ చట్టం 151 వ సెక్షన్ కింద పోలీసులు ఇద్దరు మున్సిపల్ కవున్సిలర్లు శ్రీ మల్లారెడ్డి, శ్రీ కాసిరాములను, మాజీ మున్సిపల్ కవున్సిలర్ శ్రీబాసిరెడ్డిని అరెస్టు చేశారు.

ప్రజాసమితి సత్యాగ్రహ సందర్భంగా జరిగిన ఈ అరెస్టులను శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామచంద్రారెడ్డి ఖండించారు. ఈ అరెస్టులు కవ్వింపు చర్య మాత్రమే కాక, అనవసరంగా జరిగినవని, ప్రజలపై వీటి ప్రభావం ఉండ గలదని ఆయన హెచ్చరించారు.



మూకల రామచంద్రారెడ్డి

రామచంద్రారెడ్డికి మరో 4 గురికి రోజులు ఖైదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 27: శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ కె. రామచంద్రారెడ్డి శ్రీ జయాదారి, శ్రీ కేశవరాజు, శ్రీ సత్యనారాయణరెడ్డి గారలు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సత్యాగ్రహం చేసినందుకు నాల్గవ సిటీ మేజిస్ట్రేట్ అయిదేసి రోజుల చొప్పున విడి ఖయిదు విధించారు. మిగతా 26 మంది సత్యాగ్రహులను మళ్ళీ ఇలాంటి పని చేయవద్దని హెచ్చరించి వదిలి వేశారు.

అసలు పేరం పేరా, చేస్తే మళ్ళీ అలా చేయమని హామీ ఇస్తారా అని శ్రీ నూకల రామచంద్రారెడ్డిని మేజిస్ట్రేట్ అడగ్గా అలాంటి హామీ ఇవ్వమని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

చైనాకే ఉపగ్రహ ప్రయోగం: లోకసభ సభ్యుల ఆందోళన

ప్రభుత్వం ప్రకటన చేయాలని విజ్ఞప్తి: భారత్ ఓ అణ్వస్త్రాల తయారికి సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:

చైనా ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించగలిగిందంటు లోక్‌సభ నేడు ఆందోళన వ్యక్తం చేసింది ఈ విషయమై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరింది.

మన రక్షణ వ్యవస్థపై దీని ప్రభావం ఉంటుంది అని చెప్పి, జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయి సభ్యుల ఆందోళన పాలాంశాన్ని వెల్లడించారు.

శ్రీ హేమ్‌బారువ (పి. ఎస్. పి) ప్రసంగిస్తూ, చైనా అంతరిక్ష పరిశోధనాయుగంలో ప్రవేశించిందనీ, భారత ప్రభుత్వం మాత్రం దీనిపై ఇంకా ఎలాంటి వ్యాఖ్య చేయలేదని అన్నారు.

ఈ విషయంపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఆయన చేసిన సూచనను పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎస్. టి. రంగా, శ్రీ రణధీర్‌సింగ్ (కాంగ్రెస్) తర్కణం బలపరిచారు.

ఇది చాలా ముఖ్యమైన విషయమని సభాపతి శ్రీ ఢిల్లాన్ అంగీకరించారు. ఈ విషయంపై తీర్మానం ప్రవేశపెట్టవలసిందని ఆయన సభ్యులను కోరారు.

శ్రీ రంగా మాట్లాడుతూ ప్రధాన సమస్యలపై ప్రభుత్వంనుంచి సభ్యులు ఒక ప్రకటనకోరే ఆధారం వున్న విషయం సభాపతి దృష్టికి తెచ్చారు

ఈ సమస్యపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని సభ వాంఛిస్తున్నదని శ్రీ ద్వివేది అన్నారు

సభాపతి: మీ కోర్కెను నేను ప్రభుత్వానికి తెలియజేస్తాను.

నేడు లోకసభలో రక్షణ శాఖ బడ్జెట్లపై జరిగిన చర్చ సందర్భంగా అంతరిక్ష ప్రయోగాలలో చైనా ప్రవేశం దానివల్ల దాని ప్రభావాన్ని గురించి ప్రధానంగా ప్రస్తావించబడింది.

హిమాచల ప్రదేశ్‌కు చెందిన కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రేమ్‌చంద్ వర్మ మాట్లాడుతూ ఇతర సభ్యుల ఆందోళనతో ఏకీభవిస్తూ, ప్రభుత్వం అణ్వస్త్ర విధానాన్ని పునః పరిశీలించాలన్న జనసంఘ సభ్యుడు జనరల్ జైసింగ్ సూచనను సమర్థించారు.

భారత్ వెంటనే అణ్వస్త్రాలను తయారు చేయాలని జైసింగ్ స్పష్టంగా కోరారు.

రక్షణ శాఖ మాజీ ఉపమంత్రి శ్రీ డి. ఎస్. రాజు మాట్లాడుతూ, ఎంత చిన్న దేశమైనా అణ్వస్త్రాలు తయారు చేయగలదని స్పష్టం తెలియదు, అందువల్ల అలాంటి పరిస్థితిలో భారతదేశం ఏ విధంగా వ్యవహరించాలో పరిశీలించాలని అన్నారు.

సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ మానెకుషా, విమానదళం ఉప ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ శివదేవ్‌సింగ్ ప్రత్యేక కుల నాయకులను కార్యక్రమాలను పరిశీలించారు.

ఇద్దరు కొత్త కాంగ్రెస్ సభ్యులతో సహా పెక్కుమంది సభ్యులు తాష్కెంట్ ప్రకటన అనంతరం భారత ఉపఖండంలో పొరియెట్ విధానం మార్పు పట్ల, భారత, పాకిస్తాన్‌ల మధ్య అవి చూపుతున్న విపత్తు, బ్రిటిష్ దళాల ఉపసంహరణ అనంతరం సింగపూర్ మలేషియా ప్రదేశంలో ప్రవేశానికి అది చేస్తున్న ప్రయత్నం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

అణ్యస్త్రాలు సింగపూర్‌మలేషియా దేశాలలో ఉప సంహరణానంతరం ఏర్పడిన బ్రిటిష్ ఉప సంహరణానంతరం ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి చెస్తున్న ప్రయత్నాన్ని ప్రభుత్వం ప్రతిఘటించాలని వారు కోరారు.

నౌకాదళాన్ని విస్తరించాలని, ఈ రంగంలో పాకిస్తాన్ ప్రయత్నాలకు సమంగా జలాంతర్గాముల సంఖ్యను పెంచాలని ఒక సభ్యుడు కోరారు.

డాక్టర్ డి. ఎస్. రాజు మాట్లాడుతూ ఉపగ్రహ ప్రయోగంవల్ల చైనాకు ఖండాంతర క్షిపణులను ప్రయోగించే శక్తి కలదని సూచించబడుతున్నదన్నారు.

చైనా పెద్ద ఎత్తున సైన్యంపై దాడి జరపకపోవచ్చునని, దాని మిసైల్ ద్వారా ప్రధాన స్థావరాలను విధ్వంసం చేయవచ్చునని ఆయన అన్నారు

భారత్ ఇంకా పాంప్రదాయ సిద్ధమైన

(మిగతా 3 వ పేజీలో

రష్యాచే ఒకేసారి 8 ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, ఏప్రిల్ 27: శనివారంనాడు ఒక బూస్టర్ రాకెట్‌లో మానవులులేని ఎనిమిది ఉపగ్రహాలను ప్రయోగించినట్లు సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది.

ఈ ఎనిమిది ఉపగ్రహాలకు విశ్లేషణ కక్ష్యలను సన్నిహితంగా సంచరిస్తున్నవని టాస్ తెలియజేసింది.

ఇదివరలో ప్రకటించిన కార్యక్రమాన్ని అనుసరించి, వ్యోమపరిశోధనకు రూపొందించిన శాస్త్రీయ పరికరాలను యీ ఉపగ్రహాలు మోసుకుపోయినవని టాస్ పేర్కొన్నది.

చైనా తన ఉపగ్రహాన్ని ప్రయోగించిన మరుసటిరోజున ఈ బహుళ ప్రయోగం జరిగింది.

దక్షిణాది రాష్ట్రాలన్నింటికి ఒకే ధాన్యం మండలం ఏర్పాటు

రెండు మూడు నెలల్లోనే నిర్ణయం: గుడివాడ సభలో అనం సంజీవరెడ్డి ప్రకటన

గుడివాడ, ఏప్రిల్ 26: దక్షిణాదిరాష్ట్రాలన్నీ గోధుమవినియోగానికి ధాన్యం విషయంలో ఒకే మండలంగా చేయాలంటే రెండు మూడు మాసాలలో నిర్ణయం జరుగుతుందని యాంత్రాంత్రం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అనం సంజీవరెడ్డి తెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలను ఒకే మండలంగా చేయబడినవి, గుంటూరు, నెల్లూరు జిల్లాలు వరికన్నా అక్కడ చేలు గిట్టుబాటుకుపోతున్నదని, కృష్ణాజిల్లా పోలిస్తే ధాన్యం మిల్లర్ల దగ్గరనుంచి ఆపరేటర్లవరకు కొనే విధానమేకి అనుమతి యిస్తుంటే పోటీలో రైతులవద్ద మిల్లర్లు ధాన్యమును కొనలేకపోతున్నారని, ఒకవేళ కొన్నా, రైతులు నమ్మకానికి డబ్బు యివ్వలేనప్పుడు మిల్లర్లు ఉన్నారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వారు ప్రతి నాలుగు సంవత్సరాలు యిలాగుండే రూపాయలు ముట్టి పోతున్నాయని, కాని వరి పండించే కాస్తకూలికి ప్రీమియాన్ మొదలగు పరిశ్రమలకు ఉపయోగపడుతుంటే రైతులు నష్టపోతున్నారని, యిప్పటికే సర్వాధ్యక్షులు రైతులకు ఉండగా, వారల దాన్యం వస్తోంది. అలా వస్తే నష్టములలో రైతులు అన్నివిధాలా అప్పులు చేసి సాగుచేయడం వల్లా అమ్ముకోవాలో తక్కువధరకు తీసుకోగలిగి ఉన్నాడని అన్నారు. కాబట్టి రాష్ట్రమంతా ఒకే మండలంగా ప్రకటించవలసినదిగా కోరారు.

ఎం. ఎల్. ఏ. శ్రీ రోశయ్య మాట్లాడుతూ, రైతు సంక్షేమంగా సంక్షేమముగా ఉరికేటి రైస్‌మిల్లర్లు వుంటారని, కాల్పొరేషన్‌వారిని మార్కెట్టులోని ధాన్యం కొనేటట్లు చేయాలని, రైతు ఒకరకం పంట పండిస్తే, కాల్పొరేషన్‌వారు ఆ పంటధర యివ్వకుండా యింకోధర యిచ్చి రైతులను బాధపెడుతున్నారన్నారు. దేశం మొత్తంమీద ఒకే మండలం ఏర్పాటుచేసి ఎక్కడ తరుగు పంట ఉంటే అక్కడకు నిల్వవున్న ధాన్యమును తరలించాలని అన్నారు.

ఎం. ఎల్. ఏ. శ్రీ అప్పిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ, ప్రైవేటు వ్యాపారస్థులు రైతులదగ్గరనుండి ధాన్యం తీసుకొని సరిఅయిన

మిగతా 5 వ పేజీలో

పొద్దుపాడకో నక్సలైట్ల దాడి: ఒకవ్యక్తి హత్య: లక్షన్నర ఆస్తి దోపిడి

గుడివాడ, ఏప్రిల్ 27: నిన్న రాత్రి సుమారు 1.30 గంటలకు గుడివాడకు 30 మైళ్ల దూరంలో వున్న కైకలూరు తాలూకా పెదిపాడువారి గ్రామంలో సుమారు 40 మంది వ్యక్తులు బరిసెలు, కత్తులు, రివాల్వర్లు, మొదలైన ఆయుధాలతో మావో జిందాబాద్, ధనికవర్గం నశించాలి. నేలా రోడ్డు బండి బయటకు రాకండి, అని చాటాలతో, వచ్చి ఆ గ్రామంలో ఉన్న భూస్వామి శ్రీ కురుగంటి అప్పయ్య శాస్త్రి ఇంట్లో దాడిచేసి సుమారు 1 లక్ష 20 వేల రూపాయల ఆస్తి దోచుకున్నారు. 10 మంది వ్యక్తులు లోపలికి వచ్చి, వరండాలో ఉన్న గుమాస్తాను బెదిరించారు.

ఇంటిలో పడుకున్న అప్పయ్యశాస్త్రి బయటమరాగా ముగ్గురు ఆయనవద్ద దాపున ఉండి, ఆయన భార్యవద్ద ఉన్న ఇనప్పెట్టె తాళములు తీసుకొని, సుమారు 50 వేల రూపాయలు, 40 వేల విలువచేసే బంగారపు నగలు, మూతులు వెండి, నిమిత్తం తీసుకొని వచ్చిన వెండి, బట్టలు, (సుమారు 50 వేలు) దోచుకున్నారు. దోచుకున్న తరువాత అప్పయ్యశాస్త్రిని హత్యచేయబోతుండగా, ఇంకా ఏమైనా సొమ్ము ఉంటే తీసుకొనవలసిందని ఏర్పాటు చేయమని, భార్య కొడుకుగారా నిర్లక్ష్యంగా శ్రీ శాస్త్రిని మావో జిందాబాద్, ధనికవర్గం నశించాలి అని నినాదాలతో 4,5 కత్తిపోటులు పొడిచారు. వీరిని ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా మరణించారు. దోపిడీ కోదానికివచ్చినవారు, 25–30 సంవత్సరముల వయస్సు కలవారని, కళ్ళకు ముసుగులతోను, ప్యాంటు పర్సులు ధరించి ఉన్నారని తెలుస్తోంది. దొంగిలించిన వీరు పోతూ పోతూ ఆ గ్రామంలో ఉన్న పూరిళ్ళలో నిప్పుపెట్టారు. ఈ దారుణ హత్యవల్ల గ్రామంలో ప్రజలు భీతావహులై ఉన్నారు. 2 కత్తులు (కె. సి. డబ్లు. అనే ప్రింటు గలవి) వదిలి వెళ్లారు.

ఈ ప్రాంతంలో పర్యటన జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆ గ్రామానికివెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. శ్రీ జె. వి. నరసింగరావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ దుండగులను పట్టుకొనుటకు, గ్రామస్థుల

మిగతా 5 వ పేజీలో

కంబోడియాకు ఆయుధాల సప్లయి

అమెరికా చర్య: నాంఫెన్‌లో వెలడి

నాంఫెన్, ఏప్రిల్ 27:

కంబోడియాకు అమెరికన్ ఆయుధాలు సరఫరాలవుతున్నట్లు నేడిక్కడ మొదటివారిగా వెల్లడైంది.

అమెరికా విమానదళానికి చెందినవి 130 రకం విమానం మొకటి నేడు నాంఫెన్ విమానాశ్రయంలో దిగింది. కంబోడియా ఆధీనంలో విమానాశ్రయంమీదుగా తీవ్రమైన గస్తీ ఏర్పాటు చేయబడింది.

అమెరికా విమానంలో నుంచి పెద్ద పెద్ద బుట్టలను క్రిందికి దింపారు.

ముగ్గురు అమెరికన్ విమానదళం అధికారులు విమానం ప్రక్కన నిలబడి కంబోడియా అధికారులతో మాట్లాడుతున్నారు.

విమానంలో నుంచి దించిన బుట్టలను పక్కనున్న లుక్కులలోకి జాగ్రత్తగా ఎక్కించారు.

అమెరికా సైనిక విమానం నాంఫెన్ విమానాశ్రయంలో దిగినట్లు వెల్లడి కావడం ఇదే ప్రథమం. ఈ విమానం లక్షిణ వియత్నాంనుంచి వచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు.

విమానంలోనుంచి దించబడిన బుట్టలు రెండు డజన్లు వున్నవి. ఒక్కొక్కటి 9 అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పు కలిగి వున్నవి. విమానాశ్రయంలోకి రావడానికి ప్రయత్నించిన రాయిటర్ విలేకరిని గస్తీ దళాలు అడ్డగించి వెనుకకు పంపివేశారు. గత వారంలో కూడా పాలను విమానాలు అర్ధరాత్రివేళ నాంఫెన్ విమానాశ్రయంలోదిగాయి.

నక్సలైట్ దాడిలో పోలీసు అధికారి మృతి

కలకత్తా, ఏప్రిల్ 27— ఉత్తర కలకత్తాలోని కోసీపూర్ ప్రాంతంలో నక్సలైట్లు నేడు బాంబులతో జరిపిన దాడిఫలితంగా కోసీపూర్ పోలీస్టేషన్‌కు చెందిన ఒక అధికారి మరణించారు. వారిద్దరు గుర్తు అధికారులు స్పృహతప్పి విషమస్థితిలో ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

నేలరోడు సంఘటనలో మొత్తం నలుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. ఒక అధికారి ఎడమకాలు తునాతునకలయింది ఆయనే ఆ తర్వాత ఆసుపత్రిలో మరణించారు.

జాతీయ పతాకం దగ్ధం

కలకత్తాలో నక్సలైట్ల చర్య

కలకత్తా, ఏప్రిల్ 27: ఇక్కడ ప్రెసిడెన్సీ కళాశాలలోని ప్రిన్సిపాల్ గదిలో కొంత మంది నక్సలైట్లు నేడు భారత జాతీయ పతాకాన్ని తగలబెట్టారు.

నక్సలైట్లగుంపు ప్రిన్సిపాల్ గదిలో నానా భీభత్సం చేసినదని, ఫర్నిచర్‌ను తెలిపోసినదని, గోడగడియారాన్ని ధ్వంసం చేశారని, గోడల మీద మావో భావాలను వ్రాశారని కళాశాల అధికారులు చెప్పారు.

ఆ సమయంలో ప్రిన్సిపాల్ అక్కడ లేరు ఏ ఒక్కరు కూడా జోక్యం చేసుకోవే వీలు లేని వేగంతో దుర్వ్యవస్థకండ జరిగిందని ప్రిన్సిపాల్ చెప్పారు. కళాశాలలో పరీక్షలకు ఈ సంఘటన వల్ల ఏలాంటి అంతరాయం కలుగలేదు.

నక్సలైట్ పదురణ సంఘటనపై దాడి

15 మంది అరెస్టు: కలకత్తా – పోలీసుల చర్య

కలకత్తా, ఏప్రిల్ 27: బెంగాల్ పోలీసు అధికారులు, కలకత్తా పోలీసు అధికారులు కలసి నేడు దక్షిణ కలకత్తాలోని కొన్ని ప్రదేశాలలో సంఘటన జరిపి, 15 మంది నక్సలైట్లను గ్రహించడం కోసం నిర్బంధంలో పెట్టారు.

సీనియర్ పోలీసు అధికారి ఒకరు పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ మిడ్నాపూర్ జిల్లాలోని చేజా ప్రాంతంలో హత్యలు, దోపిడీలు సందర్భంగా మిడ్నాపూర్ మేజిస్ట్రేటు దగ్గరనుంచి అందిన సమాచారం ప్రతిపక్షాన్ని ఈ నక్సలైట్లను పట్టుకోవడం జరుగుతోంది అన్నారు.

పోలీసులు నేడు దాడి జరిపిన కార్యాలయాలు భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు)కి చెందినవి.

ఇక్కడనుంచి కేంద్రం, లుక్‌లెట్ అనే పత్రికలు ప్రచురించబడుతున్నాయి.

దాడులలో పెక్కు ప్రచురణలను, చైనా నుంచి వచ్చిన సాహిత్య తోడు అనేక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ మూడు లారీలలో సరిపోయాయి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది అయిటమ్‌లను సప్లయి చేయవలసి వల్లి టెండర్లను లిమిటెడ్ వర్టేజీ ఆఫీసరు, (జనరల్) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సికింద్రాబాద్, హైదరాబాద్—20 వారికి, వారికి తెలియునట్లు పూరింపబడిన లేదీలోగా చేరునట్లు పంపగోరుచున్నాము.

వరుస నెంబరు	వివరములు	ముగింపు తేదీ
1.	వివిధ సైజులలో టేకు మోడాలు	14—5—1970
2.	వివిధ సైజులలో యాక్సిల్స్	15—5—1970

పూర్తి వివరములతోనూ భారీ టెండరు ఫారములు లిమిటెడ్ వర్టేజీ ఆఫీసర్ (జనరల్) వారినుండి ఆఫీసు పనివేళలలో అయిదు రూపాయల రు. 5/— వెంతయ లోకం లేక మనియార్డరుగా చెల్లించి పొందవచ్చును. టెండరు పత్రాలు పంపబడవు. టెండరు పత్రాలు ప్రతి రు. 10/0 చెల్లించవలెను. ఈ డబ్బు తిరుగు జమ యివ్వబడును. దానిలోపముగా లేక డిపాజిట్ (డ్రాఫ్ట్‌గా, మనిషిరాబాద్‌నందలి సి.టి.ఓ.కు ఆఫీసర్ (ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.)వారికి చెల్లించబడునట్లుగాను, ప్రతిపాదనలకు జతపరచవలెను. అట్లు పంపని టెండర్లు గుర్తింపబడవు.

టెండర్లు వారికి తెలియునట్లు తెలియజేసిన లేదీలో (అనగా కడపటి కాలమునందు తెలియజేసిన లేదీలో) సా. 2—30 గంటలవరకు అందుకొనబడి, అదే దినము సా. 3 గంటలకు తెరువబడును.

మనిషిరాబాద్
హైదరాబాద్—20 (ఆం. ప్ర.) } జనరల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తుపాకులు మరియు మందుగుండు సామగ్రి వేలం అమ్మకము

సిటీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్, పేట్ల బురుజు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్‌నందు తేది 12—5—1970 [1970 మే నెల 12వ తేది] ఉ. 11 గంటలకు యీ క్రింద పేర్కొనబడిన తుపాకులు మరియు మందుగుండు సామగ్రి బహిరంగంగా వేలం వేయబడును.

[1]	22 ఆర్.ఎఫ్. కార్ట్రిడ్జ్	19,00,000 నెంబర్లు
[2]	వివిధరకములైన బోర్‌గల రైఫిల్స్	6 నెంబర్లు
[3]	పిర్‌గన్	1 నెంబరు
[4]	డి.బి.బి.ఎల్. తుపాకులు 12 బోర్	2 నెంబర్లు
[5]	డి.బి.బి.ఎల్. తుపాకులు 20 బోర్ & 410	2 నెంబర్లు
[6]	రైఫిల్ స్పైడర్	3 నెంబర్లు
[7]	ఎస్.బి.బి.ఎల్. తుపాకులు 12 బోర్	1 నెంబరు
[8]	సింగిల్ రివాల్వర్స్ 32 బోర్ ఒక్కొక్కటి	1 నెంబరు
[9]	ఎం.ఎల్. తుపాకులు	23 నెంబర్లు

పైన 1వ నెంబరునందు చూపబడిన. 22 కార్ట్రిడ్జ్ ఇండియన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీస్, అమ్యూనిషన్ ఫ్యాక్టరీ, కిర్కీ యందు తయారై యీ యూనిట్ నందు 1966—67 సంవత్సరము నందు అందుకొనబడి, అది మొదలు అదనపు సరకుగా నిల్వ యుంటూన్నవి. అవి యీ యూనిట్‌నందు మొదట అందుకొనబడినవిగా వున్నందున, క్రమంగా ఒరిజినల్ ప్యాకింగ్‌లోనే నిల్వయుంచబడియున్నవి.

పైన తెలుపబడిన తుపాకులు మరియు యితర ఆయుధములు స్వాధీనము చేసికొనబడినవి.

ఆర్మ్స్ మరియు అమ్యూనిషన్ వుంచుకొనుటకు అధికారము పొందియున్న ఆర్మ్స్ డీలర్లు మరియు లైసెన్సు హోల్డర్లు, మాత్రమే వారికి అనుమతి గల పరిమాణము వరకు పాట పాడుటకు అనుమతింపబడెదరు. ఈ వేలములో పాల్గొనదలచిన వర్తకులు ఎస్.ఇ.పి. దాఖలు చేయవలెను.

నిర్ణయింపబడిన ప్రభుత్వపు పాట మొత్తములతో పాట ప్రారంభింపబడును. 100 0.22 కార్ట్రిడ్జ్‌యొక్క ప్రారంభపు పాట మొత్తం రు. 7.90 ఇతర అయిటములకు ప్రారంభపు పాట మొత్తము, ఆయా సామగ్రియొక్క సర్వీస్, స్థితి వగైరాల మనువరించి, వేరు వేరు మొత్తములుగా నిర్ణయింపబడినది.

విజయము పొందిన పాటదారు లేక పాటదార్లు ఆదేదినము పూర్తి మొత్తం చెల్లించి సామగ్రిని తీసికొని పోలేని యెడల తమ పాట మొత్తములో 25% వెంటనే డిపాజిట్టు చేసి, మిగిలిన మొత్తమును వేలం పాట తేది మొదలు మూడువారములలోగా చెల్లించి, సామగ్రిని తీసికొనిపోవలెను. ఇట్లు నిర్ణయింపబడిన కాలవ్యవధి లోగా వారు మొత్తము చెల్లించి సామగ్రి తీసికొని పోనియెడల డిపాజిట్ చేసియున్న మొత్తము ప్రభుత్వమునకు జుత్తమై పోయి, సామగ్రి మరల వేలం చేయబడును.

ఈ విధముగా తమ సొమ్మును వదులుకొన్న పాటదారులకు, తుపాకులన్నై గాని మందుగుండునై గాని లేక వారు చెల్లించిన మొత్తం వాపస గాని యిచ్చి పాక్కు వుండదు. పనులువందున్న నిబంధనల ప్రకారం సేల్సుటాక్సు వసూలు చేయబడును.

ఏ కారణములను తెలుపక, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు, హెడ్‌క్వార్టర్స్, దేనినైనా లేక అన్నింటినైనా పాక్షికంగా లేక పూర్తిగా పాటదార్లనగా లేక కాకున్నను, ఏ పాటదారు పాటనైనా నిరాకరించే హక్కు రిజర్వు చేసికొనియున్నారు.

ఎ. ఎస్. దయాన్, ఐ.పి.ఎస్.
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు, హెడ్‌క్వార్టర్స్.

దక్షిణ రైల్వే

కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మరియు బొంబాయి మధ్య వేసవి సెలవుల ప్రత్యేక రైళ్ళు.

కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మరియు బొంబాయి వి. టి. ల మధ్య వేసవి శలవుల కారణముగా యేర్పడిన ప్రయాణికుల రద్దీ లోనగింపుటకై 1970 మేజూన్ నెలలో ఒక్కొక్క వైపునకు యేడు రైళ్ళ వంతున యిరువైపుల "కొచ్చిన్—బొంబాయి వేసవి స్పెషల్స్" అను పేరులో ఈ క్రింద వివరించిన ప్రకారం రైళ్ళు నడుపబడును.

బొంబాయి వి. టి. మండి బయలుదేరు రైళ్లు			కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మండి బయలుదేరు రైళ్లు		
నెల	తేదీ	మొత్తం	తేదీ	మొత్తము	
మే 70	3, 10, 14, 17, 21, 24 & 31 తేదీలు	7	6, 13, 17, 20, 24, 27	6	
జూన్ 70	లేదు		3	1	
				7	

2. ఈ ప్రత్యేక రైళ్ల ప్రయాణ వేళల వివరములు ఈ క్రింద ప్రకారము వుండగలదు.

క్రిందికి	స్టేషన్	పైకి	
15—55 (1వ దినము)	పోక—బొంబాయి వి. టి.	రాక—13—00	(IIIవ దినము)
12—00	రాక—రాయపురం	పోక—16—30	
12—35	పోక "	రా —16—00	
15—25	రాక—గుంతకల్లు	పోక—11—40	
15—40	పోక "	రాక—11—25	
0—45	రాక—ఆర్కోణం	పోక— 2—25	
1—20	పోక "	రాక— 2—00	
11—40	రాక—కోయంబత్తూరు	పోక—15—40	
12—00	పోక "	రాక—15—30	(Iవ దినం)
20—05 (IIIవ దినం)	రాక—కొచ్చిన్ హార్బర్ టర్మినస్	పోక— 8—30	

3. ఈ ప్రత్యేక రైళ్లు బొంబాయి—కొచ్చిన్ మధ్య గల అన్ని కూడలి స్టేషనులందు, ముఖ్యమైన స్టేషనులందు విలాసము.

4. ఈ రైళ్లలో మొదటి మరియు మూడవ తరగతుల వసతులు, 2 టయర్ మరియు 3 టయర్ స్లీపింగ్ వసతితో పాటు యేర్పాటు చేయబడును. రిజర్వేషనులు ప్రస్తుతపు ఉత్తర్వుల ప్రకారము చేయబడును.

5. ఈ ప్రత్యేక రైళ్లలో డైనింగ్ కారు వుండదు. అయినప్పటికీన్నీ దారి మధ్యలో స్టేషనులందు కేటరింగ్ వసతులు కలిగించు రైళ్ళు తగిన యేర్పాట్లు చేయబడగలవు.

6. ఈ ప్రత్యేక రైళ్ల ప్రయాణములకు పెయిల్ / ఎక్స్‌ప్రెస్ రైళ్ల చార్జీలు వసూలు చేయబడును.

7. ఈ ప్రత్యేక రైళ్ల గార్డులవద్ద కంప్లైంట్ బుక్కులు వుపకరణములు లభించును.

8. ఈ ప్రత్యేక రైళ్ల వసతులను పోలి యాత్రికులలో మద్రాసు—పడమటి తీరము మరియు బొంబాయి స్టేషనుల మధ్య ప్రయాణీకులు వినియోగించుకొన కోరదగినవి.

9. ఇతర వివరములు, ఇంకేమైనా కావలసినయెడల, మద్రాసు సెంట్రల్, మద్రాసు సెంతకల్లు నందలి డివిజనల్ సూపరింటెండెంట్ల ఆఫీసులనందియు, మరియు ఈ ప్రత్యేక రైళ్ల కూర్పునుబట్టి స్టేషను మాస్టర్ల నందియు పొందవచ్చును.

మద్రాసు—3, 21-4-1970 } చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

ఉత్తరదేశ యాత్ర

11-5-70 నుండి 7-6-70 వరకు

టూరిస్టు కారులు బ్యాచులు ఏర్పాటు వాడనుంచి బయలుదేరుతుంది. పురి, కలకత్తా, పాట్నా, బెనారస్, గయ, అలహాబాద్, ఢిల్లీ, ఆగ్రా, జైపూర్, అజ్మీర్, ఉదయపూర్, ద్వారకు, బొంబాయి మీదుగా వస్తుంది.

శ్రీ కనకదుర్గా మల్లేశ్వర యాత్రా సర్వీసు

రాంగోపాల్ ఫర్నిచర్స్ విజయవాడ-1.

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1 తెల్లుకోడిగుడ్డు: మానవజీవితమంతా తోలుకు మీరుతిలు సుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు. రూ 5-00
2 అద్భుతహస్తకళలు: మీరు నేర్చుకోవడానికి యితరులనుచూడ నవ్వించేటట్లు కొన్ని వందల నవ్వించే కళలు రూ 3-50.
3 జేబిపనులు: దిన్నపత్రికలకు సంబంధించిన పనులను ఎన్నో రకాల సరుకులు, సులభంగా చేసుకోవే విధానాలు రూ 3-50
4 మంత్రశక్తి: మీకోరికలు నెరవేర్చుకోవడానికి వివిధమంత్రాలు నాటి అద్భుత రహస్యాలు సాధనమార్గాలు. రూ 3-50.
5 జీవితరహస్యాలు: మీజాతకాన్ని మీరే స్వయంగా అనంద మయం చేసుకోవడానికి అనేక విద్యా మంత్రాలు రూ 3-50
6. యువతి: స్త్రీలకు సరిగా రియువతీయువకులు తెలుసు కోగోరిన అనేక అద్భుత మహిమల వివరాలు రూ 3-50
7. సంతానము: కామసుఖాలు అనుభవించుచూడ అవుసరం లేనప్పుడు గర్భధారణంగా అనుసల భమార్గాలు రూ 3-50.

పిట్టి గ్రంథ వ్రాయస్. యం.పి పోస్టు బుక్కుద్వారా దేశసేవ ప్రచురణలు, పటమాడు. 2., ఆంధ్రకు వ్రాస్తే మీకావలసినవి పి పి పోస్టుద్వారా సంపబడును.

సధ్యుల జాబితాలో పేర్లు చేర్చించుకోవలసినదిగా ప్రకటన

వి. ఆర్. కాలేజి & హైస్కూలు పూర్వ విద్యార్థుల నియోజక వర్గము

తేది 31—5—1970 నాటికి ముందుగా 21 యేండ్ల వయస్సు పూర్తి అయియుండుటా, కనీసము ఒక పూర్తి యేడాది కాలమైన విద్యార్థిగా వుండుటా తేది 31—5—1970 నాటికి కనీసము రెండు యేండ్ల వరకు పై విద్యాసంస్థలను వదలినట్టి వి. ఆర్. కాలేజి హైస్కూలు పూర్వ విద్యార్థులు మరి యే యితర విద్యాసంస్థలో పైన విద్యార్థులుగా లేకున్న యెడల నిర్ణీత పారములో దరఖాస్తు చేస్తూ తమ పేర్లను పూర్వ విద్యార్థుల పట్టికలో చేర్చించుకొనుటకు అర్హులు. ఇట్టివారు తమ దరఖాస్తులో పాటు తాము కడపట వదలిన వి. ఆర్. కాలేజి లేక వి. ఆర్. హైస్కూలు ప్రవేశపు రిజిస్టరుల నుండి ఒక సర్టిఫికెట్ ఎస్ట్రాక్టు పొంది దానిని మరియు వాటిలు లేనచో సర్టిఫికేటులన్నూ మరియు ఎడ్రెస్ ఆఫీసులో చెల్లించి పొందిన రు. 5/—ల రశీదు గాని లేక, మనియార్డరు ద్వారా కమిటీ కార్యదర్శికి యీ మొత్తము పంపిన రశీదు గాని, జతపరచి పంపవలెను.

దరఖాస్తు ఫారములు, పోటర్లకు మరియు అభ్యర్థులకు పుండవలసిన అర్హతల వివరములు ఎలెక్షన్ బైలాస్, మరియు ప్రస్తుతపు పోటర్ల యొక్క వివరణ అన్ని జాబితాలు. తేది 1—5—70 నుండి 31—5—70 వరకు, ఉ. 8 గంటల నుండి ఉ. 11 గంటల వరకు వదిలినము లన్నింటిలో కాలేజి ఆవరణములోని యెలెక్షన్ ఆఫీసు నందు పరుపగా 10 పైసలు, రు. 2 లకు అమ్మబడును.

దరఖాస్తు ఫారములు పోస్టు ద్వారా కూడా పంపబడును. అందుకై తగినంత పోస్టు స్టాంపులు స్వంత అడ్రసు గల కవరున్నూ, అదనంగా 10 పైసలు పోస్టేజి స్టాంపు జతపర్చి పంపిన వారికి పంపబడును.

ఎం. వి. శేషారెడ్డి, కార్యదర్శి.
వి. ఆర్. కాలేజి & హైస్కూల్ కమిటీ.
నెల్లూరు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

మొగల్తూరు పంచాయితీ సమితి

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరు పంచాయితీ సమితి దిగువ తెల్పిన పర్చేసరు పనులు చేయుటకుగాను 6-5-70 తేది మధ్యాహ్నం గం. 3-00ల వరకు సీల్డుచేసిన టెండర్లు పంచాయితీ సమితి కార్యనిర్వాహణ అధికారివారికి గాని, వారిచే అధికారముపొందిన మరి యొకరికిగాని స్వీకరింపబడును. అదేరోజు సాయంకాలం గం. 4-00లకు హాజరైన టెండరు దారుల సమక్షములో పనిరు టెండర్లు తెరువబడును.

టెండరుదార్లు ఆయా అంశములకు పేర్కొనగా తెలియపర్చబడిన ధరపాటు సొమ్ము పంచాయితీసమితిలో ఒకరు రూపాయలుగాగాని, రేట్ కాంట్రాక్టరులో మొగల్తూరు పంచాయితీ సమితి సాధారణ నిధులకు చలానా పూర్వముగాగాని చెల్లించి పనిరు రసీదులు ప్రతి టెండరులో జతపర్చవలెను.

ఏ టెండరు స్వీకరణ కారణము తెలియపర్చుకయే నిరాకరించు అధికారము మొగల్తూరు బ్లాకు అభివృద్ధి అధికారిగార్కి కలదు.

టెండరుదారు టెండరు అంగీకరించబడిన తేదినుండి 20 రోజులలోగా ఆయా అయిటములు సప్లయిచేయవలెను.

ఈ దిగువ పేర్కొనబడిన కొలతలలో టేకుతో తయారు చేయబడిన పర్చేసరు పనులు చేయవలెను.

వ. నెం	పర్చేసరు వివరములు	కొలతలు.
1.	ఆఫీసు టేబుల్సు (రెండు డ్రాయర్లు గలవి)	3'-0" × 1'-10" × 2'-6'
2.	కుర్చీలు (స్టాండర్డు గలవి)	
3.	నీటి బల్లలు	6'-0" × 1'-0"
4.	బెంచీలు పొడా	6'-0" × 1'-0" × 1'-4"
5.	బాడీ సెట్టు	2'-6" × 1'-0" × 1'-6"
6.	[illegible]	3'-6" × 2'-6"
7.	[illegible]	5'-8" × 3'-2" × 1'-4"

1 నుండి 7 వరకు ధరపాటు రూ. 1600/— (ఒక వెయ్యి ఆరువందల రూపాయిలు)

2. టేబుల్సు సీట్సు (అలాగు గలవి) 6" నుండి 4" డయామీటరుగలవి (ఇదులో e/s పర్చేసరు) టెండరు లంగీకరించిన తేదినుండి 20రోజులలోగా సదరు గడియారములు సప్లయి చేయవలెను.

ధరావత్తు రూ. 350/— (మూడువందల యాభై రూపాయిలు)

(సం) యస్. యంబిసిమన్నార్,
బ్లాకు అభివృద్ధి అధికారి, మొగల్తూరు.

తెపు రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 27: సికింద్రాబాదు ఏ ఫ్రిబ్రవరిలో జరిగిన హైయర్ టైపు రైటింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలలో ఈ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు. ఇందులో వ్యవసాయ విద్యార్థులు 13—5—70 నుండి 16—5—70 వరకు జరుగు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసి వున్నది. ఈ పరీక్షలలో తప్పిన విద్యార్థులు 5—5—70 లోగా లేట్ ఫీ లేకుండా పరీక్ష ఫీజులంపట్టి జూన్—జూలైలలో జరుగు పరీక్షలకు హాజరు కావచ్చును.

తెపు రైటింగ్ లోయర్ గ్రేడ్

సంకేతం: 1 3 5 7 8 11 12 15 17 18 19 20 21 23 26 27 28 30 32 33 36 38 40 43 45 46 48 49 51 55 58 60 67 69 70 72 77 79 80 82 83 85 86 91 94 95 96 99 100 01 02 03.

19777 78 79 80 81 82 83 84 86 90 91.

శ్రీకాకుళం: 106 07 09 32 34 35 36 37 39 40 42 44 48 50 56 59 66 67 68 71 72 75 76 202 05 06 12 27 30 36 39 41 43 44 76 77 78 81 83 94 96 97 99 311 24 28 32 34 35 56 81 82 1979 3.

విజయనగరం: 384 86 90 93 95 96 97 98 99 400 01 03 04 12 13 14 15 16 20 24 25 26 28 29 30 31 32 33 36 37 38 41 43 45 58 59 62 64 65 66 67 68 70 71 75 77 82 93 94 95 98 99 500 01 02 03 11 12 13 15 17 19 21 25 27 29 30 31 32 33 35 39 40 41 44 45 47 48 49 50 52 53 54 57 59 61 62 63 67 69 74 75 77 78 79 80 83 84 86 88 600 02 04 05 09 10 11 12 14 16 17 22 31 32 33 34 40 41 44 45 46 49 50 51 52 53 54 55 56 58 59 60 62 65 78 79 80 83 94 97 705 06 11 12 13 14 16 17 18 19 21 22 23 24 26 28 29 38 41 42 43 44 51 52 56 57 58 59 60 61 66 68 69 71 72 73 74 75 76 82 83 85 87 92 94 96 97 98 800 02 08 13 16 19 21 25 27 29 33 35 37 38 39 42 44 45 46 52 53 62 64 65 70 75 84 89 19085.

అనకాపల్లి: 904 05 07 08 09 10 12 15 23 27 29 33 44 45 46 47 48 49 52 54 56 63 64 65 66 76 78 79 80 81 84 86 92 97 99

1000 01 02 03 06 08 12 13 14 16 18 19 20 21 23 26 27 28 34 35 41 42 58 59 60 61 62 65 68 69 70 71 72 73 75 76 77 78 82 83 87 88 89 90 93 94 95 97 104 07 08 09 24 25 29 30 31 32 33 40 45 46 48 49 52 56 57 58 59 61 62 63 65 68 70 72 77 78 80 82 84 85 86

విశాఖపట్నం—1191 92 94 95 98 99 200 01 02 03 04 06 07 28 29 31 32 34 35 36 37 38 44 45 46 47 48 49 50 51 53 54 55 56 58 59 60 61 62 63 64 65 67 75 76 77 78 79 80 83 84 91 96 701 05 07 09 10 11 12 22 23 25 29 31 32 34 38 40 41 43 50 51 55 62 63 64 65 66 67 75 76 77 78 79 80 86 87 90 91 98 99 801 02 17 20 21 24 28 29 36 37 38 39 42 44 49 50 60 61 67 68 73 74 75 79 81 82 83 84 85 87 91 92 94 903 05 07 08 09 12 18 25 28 30 31 32 35 37 38 39 41 43 44 45 46 49 50 51 53 54 56 57 62 68 70 72 83 84 93 94 95 97 98

4000 03 05 07 08 10 11 12 13 18 19 20 21 23 31 33

రాజమండ్రి: 4043 46 49 50 51 52 64 65 74 75 76 77 80 81 88 93 94 95 96 97 99 100 01 02 03 04 05 06 08 10 11 12 13 14 15 16 19 20 21 22 23 25 26 28 33 34 35 37 38 44 45 50 51 53 55 56 62 63 73 75 77 78 79 82 86 87 90 91 93 94 97 98 99 203 04 06 09 10 11 12 13 14 15 17 18 21 22 23 38 56 58 59 60 61 62 63 64 67 69 71 73 74 75 76 77 79 80 81 82 89 90 92 93 95 97 301 06 08 17 20 21 22 34 39 55 56 57 59 61 62 63 64 65 75 77 78 79 80 84 85 90 91 407 08 10 16 21 23 27 28 34 36 37 38 39 41 45 48 49 51 53 71 73 78 79 80 83 85 86 87 93 96 97 501 09 12 20 21 22 23 26 27 29 30 31 32 34 37 44 46 52 54 55 56 57 58 62 64 65 66 67 71 72 73 94 98 99 600 08 09 14 22 23 24 25 26 27 29 30 31 39 40 41 42 44 46 55 57 61 62 65 69 71 76 95 97 98 99 702 03 05 06 07 21 25 26 27 28 29 30 34 37 39 43 44 46 48 51 52 54 61 64 68 77 78 86 812 13 14 15 20

పిఠాపురం: 4845 47 48 50 51 52 55 82 83 86 88 91 93 95 96 900 05 07 08 11 12 13 14 15 16 19 21 25 26 28 29 30 32 33 35 37 39 49 50 52 53 54 56 65 67 68 72 73 74 80 82 87 19843.

ఏలూరు: 4988 94 97

5001 02 07 10 19 24 25 29 30 34 42 43 44 46 47 48 49 51 53 66 67 71 72 74 75 80 86 88 91 96 103 19 20 21 24 28 29 30 51 53 55 57 59 62 68 71 74 94 97 201 04 20 23 27 32 37 38 75 78 92 93 302 03 05 12 50 53 61 62 70 88 89 94 95 97 98 409 12 16 19 22 23 25 27 28 29 33 42 54 56 58 60 69 70

5175 నెంబరు ఫలితం నిలిపివేయబడినది.

భీమవరం: 5525 26 28 29 30 43 44 49 63 65 68 75 79 94 95 97 600 03 04 06 07 08 09 11 12 13 16 33 35 38 41 42 43 45 46 49 50 52 55 73 74 76 77 78 79 81 82 83 701 04 05 11 15 16 21 23 24 34 36 37 38 39 40 42 44 51 52 53 55 72 78 79 81 85 87 88 91 93 94 806 12 18 23 27 28 30 41 43 45 49 50 52 53 56 60 61 62 63 64 65 93 95 900 02 04

పాలకొల్లు: 5607 08 14 28 32 41 42 43 44 45 53 80 82 85 96 97 99.

6001 03 08 15 17 19 22 26 28 29 32 36 37 38 39 41 46 57 58 59 63 64 65 68 70 83 86 89 90 92 101 03 12 15 16 17 23 29 30 31 32 39.

తణుకు: 6142 43 47 48 49 52 53 54 55 59 66 67 69 70 71 73 74 75 76 80 88 89 90 91 94 95 96 203 05 06 07 08 10 17 27 31 32 42 43 44 45 54 55 56 59 67 68 69 70 76 81 82 84 85 305 13 15 18 26 32 33 34 37 38 44 51 52 57.

తాడేపల్లిగూడెం: 6363 64 66 69 71 78 80 82 85 97 404 07 10 11 17 26 33 34 36 37 39 41 42 48 58 59 60 61 62 65 79 80 87 88 94 97 99 503 05 11 12 18 28 29 30 32 38 45 46 48 51 54 55 61 64 72 76 78 85 91 96 99 600 01 03 04 05 07 08 19 23 29 34 36 38 43.

నరసాపూర్: 6657 58 59 64 65 66 67 68 69 72 75 81 82 84 89 90 91 92 700 01 03 04 05 06 07 08 11 13 16 18 21 27 30 45 56 58 60 61 63 67 72 80 81 82 85 86 97 99 802 07 09 10 11 12 15 16 19 20 21 22 23 24.

మచిలీపట్నం: 6830 39 51 59 913 16 22 23 24 28 29 30 36 40 43 46 52 54 66 94 96

7000 01 07 08 09 10 మంచి 13 16 18 22 23 26 27 37 38 40 41 45 48 49 50 61 73 85 86 114 16 19 20 21 22 23 24 25 26 40 42 45 52 53 55 58 62 64 68 69 70 72 82 84 86 87 90 91 93 98 99 200 03 04 05 07 08 09 15 17 18 19 20 21 49 63 81 82 83 86 88 90 93 308 10 20 22 24 32 40 42 44 48 53 55 65 66 67 68 69 73 76 81 83 86 88 91 92 94 96 98 402 10 11 14 17 36 37 39 40 43 44 48 53 60 66 73 500 02 03 08 09 11 30 32 33 34 37 44 47

విజయవాడ: 7565 66 67 68 69 73 78 79 88 97 98 600 06 09 19 20 25 28 29 35 48 51 55 56 58 59 61 70 71 72 74 76 79 83 85 88 705 18 19 20 21 22 24 25 26 27 28 31 37 39 45 47 52 60 61 62 66 80 87 92 95 804 09 10 12 16 17 20 21 31 32 33 34 35 37 42 52 56 59 63 69 72 82 83 84 98 400 03 07 09 10 12 13 15 16 17 18 19 20 22 23 28 31 32 34 37 38 39 41 42 46 59 64 66 68 74 77 85 86 502 06 24 45 49 62 63 75 76 77 78 84 89.

బాపట్ల: 10603 04 05 07 09 10 12 13 14 16 17 18 19 20 21 22 23 24 25 29 30 37 44 50 52 55 60 61 65 69 71 73 74 78 79 80 82 86 88 92 93 96 97 99 700 01 02 06 07 08 09 10 11 14 19 20 21 22 23 24 25 26 27 35 36 39 41 42 43 44 46 51 52 55 56 57 65 66 68 69 70 72 73 19852.

తెనాలి: 10779 80 82 83 85 99 813 16 17 18 19 21 34 35 36 37 38 39 42 43 46 47 48 50 76 77 78 79 80 81 82 83 95 96 98 902 03 09 01 11 12 13 14 47 62 63 69 73 76 77 78 79 84 85 91 92 94

11000 01 02 03 04 06 09 10 11 12 14 19 22 29

మిగతా 4వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు

టెండరు నోటీసు

ఈ క్రింది అయిటములను కొనదలచిన వారినుండి యీ క్రింది సంతకముదారు తేది 14—5—1970 సా॥ 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

వరుస నెం.	అయిటము వివరములు	టెండరు ఫారం నెం	కంట్రాక్టు కాలపరిమితి	ఫారములు ఇవ్వబడు తేది	టెండర్లు అందు కొనుటకు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
1.	అల్యూమినియం ఫాయిల్ తుక్కు	రు. 5—15	ఒక యేడాది	27—4—70 నుండి 13—5—70 వరకు [ఆఫీసు వేళలందు]	14-5-70 సా॥ 3గంటలు	14-5-70 సా॥ 4 గంటలు
2.	స్కిమ్డ్ మిల్క్ పౌడర్ బాగా కాగితం సంచులు					
3.	స్కిమ్డ్ మిల్క్ పౌడర్ బాగా పాలిథీన్ సంచులు					

1. అల్యూమినియం ఫాయిల్ తుక్కు, నిబంధనలు మరియు ఉజ్జాయింపు పరిమాణములు తెలిసికొనదలచినవారు ప్లాంటు మేనేజరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, లాలాపేట, సికింద్రాబాద్‌వారి ఆఫీసునుండి తేది 27—4—70 నుండి 13—5—70 వరకు ఆఫీసు పని గంటలలో పని వేళలలో టెండరుఫారము ఖరీదు రు. 5-15 చెల్లించి పొందిన చలానాచూపి తెలుసుకొనవచ్చును. ఈ డబ్బును "124—కెపిటల్ బడ్జెట్ లేజర్ స్కీమ్స్ ఆఫ్ గవర్నమెంట్ [రీడింగ్ [డి] ఆదర్ మినరేలియస్ స్కీమ్స్]—కే. ఐ.ఎస్.పి IX—సెంట్రల్ ఆయుధ, ప్రొక్యూర్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ అండ్ ట్రాన్స్‌పోర్టు [6] డిపాక్ట్—రిటర్న్ అండ్ రికవరీస్ ఆన్ కేపిటల్ అకౌంట్—పేల్సు [ప్రీడ్] ఆఫ్ టెండరు ఫారమ్స్" అనే శీర్షికకు జమకట్టవలెను.

2. టెండరు కవరుపైన "టెండరు ఫార్ ది సర్వేస్ ఆఫ్ అల్యూమినియం ఫాయిల్ స్క్రాప్ వగైరా" అని వ్రాసి సంతకము అట్టు వ్రాయని టెండర్లు నిరాకరింపబడవచ్చును.

3. ఏ స్థితిలోకూడా టెండరు ఫారములు ఖరీదు తిరుగుజమరాదు మరియు ఈ ఫారములు యితరులకు బదిలీకూడదు.

4. పోస్టుద్వారా టెండరు డాకుమెంట్లు పొందుటకే టెండరుదార్లు తమ అభ్యర్థనతో తగినంత స్టాంపులు అంటించి తమ అడ్రసు వ్రాసియున్న కవరు తపాలా జతపర్చి పంపవలెను.

ప్లాంట్ మేనేజర్.

సోషలిస్టు సమాజ నిర్మాణానికి త్వరలోనే మరెన్నో మార్పులు

ముఖ్యమంత్రి వివరణ : రాయలసీమ అభివృద్ధికి ఈ ఏడాది రు. 4 కోట్లు కోరినట్లు అనంతపురంజిల్లా రాజకీయ సభలో వెల్లడి

(స్వకీయ విలేకరి) అనంతపురం, ఏప్రిల్ 27:

కాంగ్రెసు రెండుగా విడిపోవడమే దేశానికి క్షేమకరమనీ, కాలదోషం పట్టిన మతవాద విధానాలను అవలంబించే పార్టీకి మనుగడ లేదనీ, అది త్వరలోనే నశిస్తుందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

అనంతపురం జిల్లా కొత్త కాంగ్రెసు రాజకీయ సభలకు ముఖ్యమంత్రి నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభిస్తూ, కొత్త కాంగ్రెసుకు అనంతపురం జిల్లా ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహానికి కృతజ్ఞత తెలియజేశారు. కొత్త కాంగ్రెసు జిల్లా రాజకీయ సభ జరగడం యిదే ప్రథమం.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: "దేశానికి వ్యక్తులుకాదుముఖ్యం. దేశం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చైతన్యవంతమైన వైఖరి ముఖ్యం.

1962 ఎన్నికలను ప్రస్తావించి "కాంగ్రెసు నాయకులు పోటీపోయిన సమయంలోను, నెహ్రూ మరణంతోను అధికారాన్ని తమ చేతులలో ఉంచుకోవాలని కొందరు నాయకులు భావించారు కాని కాంగ్రెస్‌లో అసంతృప్తి బాగా ఎక్కి చివరకు అది చీలిక వరకు తెచ్చింది. ఈ పరిస్థితిలో రాష్ట్రపతి ఎన్నిక చాలా స్వల్ప విషయం. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అనుసరిస్తున్న చైతన్యవంతమైన విధానాలు ప్రజలను ఎంతో ఆకర్షించాయి. ఆమె అనుసరిస్తున్న ఆర్థిక విధానం దేశానికి ఎంతో ప్రయోజనకరం. మన జాతి ప్రయాణం చేయవలసిన పథంలో బ్యాంకుల, జాతీయకరణ ఒక అడుగు మాత్రమే. ప్రతిభావంతమైన కాంగ్రెసు నాయకత్వంలో ఇంకా ఎన్నో మార్పులు వస్తాయి. సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణం కావడం, సామ్యవాద మానవుని పరిస్థితి మెరుగు పడడం జరుగుతుంది.

బ్యాంకుల జాతీయకరణతో మామూలు రైతులు, చిన్న పరిశ్రమల యజమానులు పేర్కొన్నారు, ఇందువల్ల అనేక రంగాలలో ఉత్పత్తికి పెరగక తప్పదు. అందుచేత మన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవడానికీ, దేశం అభ్యుదయ పంథాలో నడవడానికి శ్రీమతి ఇందిరాగాంధిని బలపరచడం ప్రజలందరి కర్తవ్యం. ఇలాంటి విధానానికి బాధ్యులలో నేను కూడా ఒకనిగా ఉండడం నాకు గర్వకారణం. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని, అనేక ఇతర ప్రాజెక్టులను సాధించ గలిగినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను.

రాయలసీమ అభివృద్ధికి రు. 4 కోటుకు విజ్ఞప్తి

"రాయలసీమ అభివృద్ధిబోర్డు ఎంతో గణనీయమైన పని చేసింది. ఇది నంత శుభకరమైన విషయం. వెనుకబడిన ప్రాంతాల నుంచి దుర్భిక్షాన్ని నిర్మూలించడంలో బోర్డు తన పాత్రను నిర్వహించ గలదనే దా విశ్వాసం. ఈ ఏడాది రు 4 కోట్లు కేటాయించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము. ఈ మొత్తం లభ్యం కాగలదనే ఆశిస్తున్నాం".

ఆప్పోన సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. వాడకి స్వాగతోపన్యాసం యిస్తూ, రాయలసీమ అభివృద్ధికి రు 20 కోట్లు కేటాయించాలని కోరారు. అనంతపురంలో వైద్య, న్యాయ కళాశాలలను, హిందూపురంలో డయిరీ ఫ్యాక్టరీని, రాయలసీమలో ఒక భారీ పరిశ్రమను నెలకొల్పాలని కోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ సమైక్యంగానే ఉండాలనీ, విభజించబడరాదనీ అన్నారు. చిన్న రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధి సాధనకు అవరోధం కాగలవన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా మాట్లాడారు. సభ ముగిసేసరికి రాత్రి బాగా ప్రొద్దుపోయింది.

నిన్న మధ్యాహ్నం జరిగిన కార్యకర్తల సభలో కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు.

రాజకీయ మహాసభకు చెందిన నిషేధ నిర్ణయ సభలో శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ గొట్టిపాటి సుబ్బారాయుడు మరణాలకు సంతాపాన్ని తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. తుంగభద్రా ఎగువకాల్వ నుంచి నీటి పంపిణీలోపాలు సరిదిద్ది, అనంతపురం రైతులకు ప్రయోజనకరంగా యీ నీటిని పంచాలని ఒక తీర్మానంలో కోరారు. కేంద్రంలో శ్రీమతి గాంధీ, రాష్ట్రంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిని సమర్థించవలసినదిగా యీ సభ విజ్ఞప్తి జేసింది.

ఉ. కొరియాలో అమెరికా గూఢచారి కాల్చివేత

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 27: ఉత్తర కొరియా సరిహద్దు రక్షకులు మీద ఒక అమెరికన్ సైనిక గూఢచారి [illegible] పంపారని గూఢచారి [illegible] సాధనాలను [illegible] తెలియచేస్తూ [illegible] తెలియజేసింది.

కాల్చివేయబడిన వ్యక్తి వివరాలు తెలియలేదు.

గత రెండు రోజులలో ఉత్తర కొరియాలో పంపివేయబడిన రెండవ అమెరికన్ గూఢచారి గతడని ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

చెనా ఉపగ్రహ ప్రయోగం ప్రపంచ బలాబలాలలో మార్పు : వరిశీలకుల భావం

బోచుమ్, ఏప్రిల్ 27 : చైనా నిన్న ప్రయోగించిన ఉపగ్రహం పంపే సందేశాలను బోచుమ్‌లోని పరిశోధనా కేంద్రం నేడు కూడా సేకరిస్తున్నది.

లెనిన్ శతజయంతి సందర్భంగా చైనా తన ఉపగ్రహాన్ని ప్రయోగించడం పేర్కొనదగిన విశేషమని, ఈ ఎర్రవల్ల అంతర్జాతీయంగా రక్షణ వ్యూహంలో మార్పురాక తప్పదని, లుచు ఐక్యరాజ్య సమితి కూడా చైనా పట్టణగా చైనాని మార్చుకోవలసి వుంటుందని ఈ పరిశోధనా కేంద్రం డైరెక్టర్ హంజ కామిన్ స్కీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తరకొరియా అభినందనలు

చైనా విజయవంతంగా రోదసిలోకి ఉపగ్రహాన్ని పంపినందుకు అభినందనలు తెలుపుతూ ఉత్తరకొరియా ప్రభుత్వం పెకింగ్‌కు లేఖ పంపింది.

అమెరికా వాయుకత్వానగల సామ్రాజ్యవాదులకు, వారి దురాక్రమణ విధానానికి చైనా ప్రయోగం గట్టి దెబ్బకొట్టిందని చైనా ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా వున్న విముక్తి పోరాటాలకు ఉత్సాహం ఇవ్వగలదని ఉత్తర కొరియా తన లేఖలో అభినందించింది.

1957 లో రష్యా ప్రథమంగా పంపిన ఉపగ్రహంకంటే చైనా ప్రథమంగా నిన్న పంపిన ఉపగ్రహం రెట్టింపు బరువుతో కలదని 114 నిముషాల కొకసారి భూమిని చుట్టి వస్తున్నదని పేర్కొనబడింది.

చైనీయులచే లామా పథ భూటాన్ రాజు అనుమానం

థింపు, ఏప్రిల్ 27 : పంచన్‌లామాను చైనీయులు వధించి వుండవచ్చునని తాను భావిస్తున్నట్లు భూటాన్‌రాజు అన్నారు.

నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో విలేకరుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, పంచన్‌లామా చైనానుంచి తప్పించుకుని పోయినట్లు చైనీస్ వార్తలు వెలువడినవని, కాని దీన్నిబట్టి చైనీయులు ఆయనను చంపి వుంటారన్న అనుమానం కలుగుతున్నదని ఆయన పారిపోయివుంటే ఈసరికి ఎక్కడో ఒకచోట బయటపడివుండేవారని భూటాన్ రాజు చెప్పారు.

పంచన్‌లామాగమన భటాన్ ఎస్తే తగుసౌకర్యాలు కలిగించవలసిందిగా కొన్నాళ్ల క్రితం దలైలామా తనకు లేఖ వ్రాశారని కూడా ఆయన చెప్పారు.

పోలీసు సిబ్బందిపై నక్సలైటు దాడి

కోసి-ర్ ప్రాంతంలో సంఘటన

కలకత్తా, ఏప్రిల్ 27 : నేడు ఉత్తర కలకత్తాలోని కోసిపూర్ ప్రాంతంలో కొంత మంది సిక్సిలైట్లు బాంబులతో దాడి చేయగా పోలీస్ స్టేషన్ అధికారి సహా నలుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

సిక్సిలైట్లు మొదటగా ప్రాంతంలో వున్న పైర్‌లెస్ వాన్‌పై బాంబులతో దాడి చేశారని పోలీసులు చెప్పారు.

కోసిపూర్ పోలీస్ స్టేషన్ అధికారి ఇతర సిబ్బంది కలిసి ఆ ప్రాంతానికి జీపులో వెడుతుండగా, సిక్సిలైట్లు బాంబులు విసరడంతో జీపులోని వారంతా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారందరిని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. జీపు కూడా బాగా దెబ్బతిన్నది. దుండగులు పారిపోయారు.

నిరుద్యోగ ఇంజనీర్ల ఆందోళన

బిహార్ ముఖ్యమంత్రి భవనం ఎదుట పోలీసుల లాఠీచార్జి

పాట్నా, ఏప్రిల్ 27 : ఉద్యోగాలు యివ్వాలనీ, లేదా నిరుద్యోగ భృత్యాన్నైనా యివ్వాలని కోరుతూ 50 మంది నిరుద్యోగులైన ఇంజనీర్లు నిన్న బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ నివాసభవనం ఎదుట ప్రదర్శనలు జరిపినప్పుడు పోలీసులు లాఠీలు ఝుళిపిస్తూ వారిని చెదరగొట్టవలసిన ప్రయత్నించగా పలువురికి గాయాలు తగిలాయి.

చైనా ఉపగ్రహం : లోక్‌సభ ఆందోళన

1 వ పేజీ తరువాయి

యుద్ధ సన్నాహాలలో పోరాడే అవసరం రాకపోవచ్చునన్న విషయం ప్రభుత్వం జాగ్రత్తగా గమనించాలని అయన అన్నారు. చైనా—పాకిస్తాన్‌లు గెరిల్లా పోరాటానికి ప్రాధాన్యత నివ్వవచ్చునని, భారత శాస్త్రవేత్తలు పరిహద్దులకు ఇందుకు అనుకూలమైనవని ఆయన చెప్పారు.

విమానాలను విమానాలతోను, టాంకులను టాంకులతోను ఎదుర్కొనే విధానం కూడా పంచదికాదని, అందుచేత బరత్ భూమినుంచిఆకాశానికిభూమినుంచిదూరప్రదేశాలకు ప్రయోగించే మిసైల్‌లను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

1962 లో మనల్ని మేల్కొల్పినందుకు చైనాను మనం అభినందించాలి. మనం ఇక ఎప్పుడూ ఉదాసీనత చూపబోమని మేము ఆశిస్తున్నాం అని ఆయన అన్నారు. ప్రస్తుతం వున్న శాంతి సుస్థిరమని ప్రభుత్వం భావిస్తే అదిపొరపడినట్టేనని ఆయన హెచ్చరించారు.

నల్గొండ జిల్లాలో అయకట్టు అభివృద్ధిలో ప్రపంచ రికార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 27: నాగార్జునసాగర్ ఎడమ కాల్వ క్రింద ఎరి రెండవదశలు చాలా బాగున్నదనీ, మిర్యాలగూడ తాలూకాలలో పంట నిజంగా పుష్కలముగా ఉండగలదనీ నల్గొండ జిల్లా కలెక్టర్ యీ మధ్య నల్గొండలో పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు మూడున్నర లక్షల ఎకరాలలోను ఒకటిన్నర లక్షల ఎకరాలు యిప్పటికే సాగు అయింది. ఈ రెండు తాలూకాలలోను ఎడమ కాల్వ పల్లం మూడున్నర లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో 60 వేల ఎకరాల భూమి సాగు అవుతుంది. ఆయకట్టులో అభివృద్ధి తేడుగం ఇంత త్వరితగతి ప్రపంచంలో ఎక్కడా జరగలేదనీ, ఇది ప్రపంచ రికార్డు అనీ, యిటీవల ఇక్కడికి వచ్చిన ప్రపంచ బ్యాంకు అధికారులు చెప్పారనీ కలెక్టర్ తెలిపారు.

మిర్యాలగూడ తాలూకాలో నాన్నపురి వద్ద ఒక నమూనా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిర్మించారనీ, దీని క్రింద ఆరు వేల ఎకరాల భూమి సాగు కాగలదనీ కలెక్టర్ శ్రీ గ్రూవర్ తెలిపారు.

రైతులకు యంత్ర పరికరాలతో సాగు చేయడంలో అధికమైన కలుగజేయడానికి [illegible] తాలూకాలు తీసుకు వెడుతున్నట్లు శ్రీ గ్రూవర్ చెప్పారు.

భువనగిరి, రామన్నపేట తాలూకాలలోను, నల్గొండ, దేవరకొండ తాలూకాలలో కొన్ని [illegible] తాలూకాలలోను మంచినీటి వెద్దడి ఉన్నదనీ, ప్రభుత్వం యిచ్చిన రెండు రిగ్‌లలో ఒక దానిని నల్గొండ సర్కిల్‌లోను, రెండవ దానిని భువనగిరి తాలూకాలోను నిలిపివుంచినట్టు తెలియజేశారు, దేవరకొండ తాలూకాకు మరో రిగ్ కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. ఏనుగు గత 50 రోజులుగా చాలా బిరుసుగా పనిచేస్తున్నదన్నారు.

